పెరుగుతున్న పెన్షన్ భారం

ఆర్థిక సవాళ్లతో సర్కారు సతమతం • పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్లను చెల్లించడంలో ప్రభుత్వం విఫలం

• ఏటా రూ.15,000 కోట్లు అవసరం అవుతాయని ఆర్థిక నిపుణుల అంచనా

హైదరాబాద్, జనవరి 17 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఉద్యోగ విరమణ పొందుతున్నవారికి పెన్షన్, ఇతర రిటైర్మెంట్ బెనిఫిట్లు సకాలంలో చెల్లించడంలో రేవంత్‌రెడ్డి సర్కారు విఫలమవుతున్నది. ఏటా రిటైర్మెంట్ బెనిఫిట్ల భారం పెరుగుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. రానున్న ఐదేండ్లలో ఈ భారం మరింత పెరుగుతుందని ఆర్థికశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. 2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ.4,210 కోట్లుగా ఉన్న పింఛన్ల వ్యయం 2023-24 నాటికి రూ.13,024 కోట్లకు పెరిగింది. ఈ నేపథ్యంలో ఇకపై రిటైర్మెంట్ బెనిఫిట్ల కోసం ఏటా రూ.15,000 కోట్ల నుంచి రూ.16,000 కోట్ల వరకు కేటాయించాల్సిన అవసరం ఉంటుందని అధికారులు చెప్తున్నారు. ఆర్థిక, అకౌంట్స్ విభాగం అందించిన డాటా ప్రకారం.. 2023లో 1,602 మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. 2024లో ఈ సంఖ్య 7,995కి పెరిగింది. 2025లో 9,630 మంది, 2026లో 9,719 మంది, 2027లో 9,443 మంది రిటైరయ్యే అవకాశం ఉన్నది. గత పదేండ్లలో పెన్షన్ వ్యయం భారీగా పెరిగింది. 2014-15లో రూ.4,210 కోట్లు గా ఉన్న పెన్షన్ బడ్జెట్.. 2015-16లో రూ.8,217 కోట్లకు, 2023-24లో రూ.13, 024 కోట్లకు చేరింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఈ బడ్జెట్‌ను రూ.11,641.38 కోట్లకు తగ్గించారు. ఇందులో నిరుడు అక్టోబర్ నాటికే రూ.10,069.45 కోట్లు ఖర్చయ్యా యి. దీంతో వచ్చే మూడు నెలల కోసం కొత్త కేటాయింపులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పెన్షనర్లకు రూ.2 వేల కోట్లు బాకీ

ఏడాది కాలంగా ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్లు అందలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పెన్షనర్లకు ప్రభుత్వం దాదాపు రూ.2,000 కోట్లు బాకీ పడినట్టు తెలుస్తున్నది. ఈ బకాయిలను తీర్చేందుకు టీజీఐఐసీ భూములను తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్ల రుణం తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సమావేశమై రిటైర్మెంట్ బెనిఫిట్స్ క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చెప్తున్నట్టు ఉద్యోగులందరికీ ప్రతి నెల మొదటి తారీఖున జీతాలు రావడం లేదని వాపోయారు.

పెన్షన్ బడ్జెట్ పెరిగిందిలా..

2014-15లో రూ.4,210 కోట్లు	2015-16లో రూ.8,217 కోట్లు
2023-24లో రూ.13,024 కోట్లు	2024-25లో రూ.11,641 కోట్లు

రిటైర్మెంట్ ఖాళీలు

2023లో	1,602
2024లో	7,995
2025లో	9,630
2026లో	9,719
2027లో	9,443

సింగరేణి భవన్‌లో సీఎంపీఎఫ్‌వో భేటి

శ్రీరాంపూర్, జనవరి 17 : హైదరాబాద్ సింగరేణి భవన్‌లో శుక్రవారం కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్‌వో) 183వ బోర్డు సమావేశం మొదటిసారిగా జరిగింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ముఖ్య కార్యదర్శి, సీఎంపీఎఫ్‌వో (బీవోటీ) చైర్మన్ విక్రమ్ దేవ్‌దత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బొగ్గుగని కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీవోటీ చైర్మన్ విక్రమ్ దేవ్‌దత్ మాట్లాడుతూ పింఛన్ నిధి సుస్థిరతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సీఎంపీఎఫ్‌వో వనరుల ప్రాముఖ్యతను వివరించారు. పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వినతిపత్రం అందించారు.

సింగరేణి కాలుష్యానికి ఒకరి బలి

- సైలో బంకరే కారణమంటూ తుకారాం సెల్ఫీ వీడియో
- మృతదేహంతో కిష్టారంలో స్థానికుల ఆందోళన

తుకారాం(ఫైల్)

సత్తుపల్లి, జనవరి 17: సింగరేణి కాలుష్యంతో ఊపిరితిత్తులు దెబ్బతిని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఖమ్మం జిల్లాలో చోటుచేసుకున్నది. సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన బుర్రా తుకారాం (38) కొంతకాలం క్రితం అనారోగ్యానికి గురై హైదరాబాద్ గాంధీ దవాఖానలో చికిత్స పొంది ఇటీవలే ఇంటికి చేరుకున్నాడు. గుండె, కిడ్నీ, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో తిరిగి గురువారం తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో స్థానికులు ఖమ్మం దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడు. తుకారాం గతంలో గాంధీ దవాఖాన లో చేరడానికి ముందు ఓ సెల్ఫీ వీడి యో తీసుకున్నాడు. తన అనారోగ్యాని కి పూర్తి బాధ్యత తమ కాలనీ ముందు సింగరేణి నిర్మించిన సైలో బంకరే కారణమని పేర్కొన్నాడు. ఆ బంకర్ నుంచి వెలువడే ధూళి, కాలుష్యం వల్లే తన ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిన్నదని వివరించాడు. సైలోబంకర్‌ను తొలగించాలని ఆ సెల్ఫీ వీడియోలో డిమాండ్ చేశాడు. కాలుష్యం వల్ల అంబేద్కర్‌కాలనీలో ఎన్నో మరణాలు సంభవిస్తున్నా సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తుకారాం మృతదేహంతో గ్రామంలో స్థానికులు రాస్తారోకో చేశారు.

‘నీటిపారుదల’ నిర్వీర్యం

- ఖాళీలతో ఇరిగేషన్ శాఖ అస్తవ్యస్తం
- ఏడాదిగా భర్తీకాని కీలక స్థానాలు
- ఏడాదిలోనే 11 మంది సీఈలు, 59 ఎస్‌ఈలు, 35 ఈఈల ఉద్యోగ విరమణ
- భర్తీ కోసం ప్రతిపాదనలు పంపినా కాంగ్రెస్ సర్కార్ మీనమేషాలు
- సీనియర్లను కాదని జూనియర్లకు బాధ్యతలు
- అనుయాయులకే ఎఫ్‌ఏసీలు
- ఒక్కొక్కరికి రెండుకు మించి పోస్టులు
- పరిపాలన గాడితప్పి.. పర్యవేక్షణ కరువు
- సాగునీటి నిర్వహణకు సర్కార్ ‘నీళ్లు’
- ప్రభుత్వ తీరుపై ఆఫీసర్ల గుర్రు

హైదరాబాద్, జనవరి 17 (నమస్తే తెలంగాణ): ముఖ్యంగా వ్యవసాయ రంగానికి గుండెకాయ లాంటి నీటిపారుదల శాఖ, కాంగ్రెస్ సర్కార్ పట్టింపులేని తనంతో నిర్వీర్యమవుతున్నది. నీటి వనరుల గుర్తింపు, ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు వాటిని సంరక్షిస్తూ ఒడిసిపట్టిన నీటిని పొలాలకు మళ్లించి పంటల పెరుగుదలకు తోడ్పడాల్సిన ‘ఇరిగేషన్ శాఖ’ ఇప్పుడు ఖాళీల భారంతో కొట్టుమిట్టాడుతున్నది. బీడు భూములను సస్యశ్యామలం చేయడం, తగిన వర్షపాతం లేక ఎండిపోతున్న పంటలను పరిరక్షించడం, వ్యవసాయ క్షేత్రాల్లో సరైన నీటి నిర్వహణతో అధిక దిగుబడులు వచ్చేలా పాటుపడాల్సిన ఆ శాఖ కాస్తా సిబ్బంది లేక అస్తవ్యస్తంగా మారింది. తెలంగాణలో ప్రధానమైన వ్యవసాయ రంగానికి అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటే.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సాగును గాలికి వదిలేసిన కాంగ్రెస్ సర్కార్, అందులో భాగంగానే నీటిపారుదల శాఖను బలహీనం చేస్తున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ శాఖలో వందల సంఖ్యలో పోస్టులు ఖాళీ ఉన్నా భర్తీపై దృష్టి పెట్టకపోవడమే ఇందుకు నిదర్శనంగా నిలిచింది.

*** సర్కార్ నిర్ణయాలతో ఆగమాగం**

ఏడాది పాలనలోనే కాంగ్రెస్ సర్కారు అడ్డగోలు నిర్ణయాలతో ఇరిగేషన్‌శాఖ అస్తవ్యస్తమైంది. ఓవైపు సీనియర్ ఇంజినీర్లు విరమణ పొందారు. గతంలో ఉన్న కన్సల్టెంట్లను తొలగించారు. మరోవైపు పూర్తిస్థాయి అధికారులను నియమించకుండా ప్రభుత్వం ఇన్‌చార్జిలతోనే నెట్టుకొస్తున్నది. సీనియర్లను కాదని జూనియర్లకు, అనుయాయులకు బాధ్యతలు అప్పగిస్తుండటంతో సాగునీటి పారుదల శాఖ పరిపాలన పూర్తిగా గాడితప్పింది. ఇక కొత్త ప్రాజెక్టుల సంగతేమోగాని, బీఆర్‌ఎస్ హయాంలో మొదలై తుదిదశకు చేరిన పనులు సైతం ఇప్పుడు పర్యవేక్షణ లేక పడకేశాయి. మరోవైపు పొరుగు రాష్ట్రాలు గోదావరి, కృష్ణా జలాలను చెరబట్టేందుకు అడుగులు వేస్తుంటే ఆ దిశగా కన్నెత్తి చూసేవారే లేకుండా పోయారంటే సాగునీటి పారుదలశాఖ దుస్థితి ఎలా తయారైందో తెలుసుకోవచ్చు.

సగం మంది సీఈలు ఖాళీ

నీటిపారుదల శాకలో ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ), చీఫ్ ఇంజినీర్ (సీఈ), అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్, టెక్నికల్, నాన్ టెక్నికల్, సూపరింటెండెంట్, రికార్డ్ అసిస్టెంట్ తదితర విభాగాలకు సంబంధించి మొత్తం 5334 పోస్టులు మంజూరు ఉండగా ప్రస్తుతం 4389 మంది మాత్రమే ఉన్నారు. ఏడాదిలో మరో 231కి పైగా ఖాళీలు ఏర్పడ్డాయి. ఇప్పటికే రెండు ఈఎన్సీ (జనరల్, ఓఅండ్‌ఎం) పోస్టులు ఖాళీ ఉన్నాయి. 22 సీఈ పోస్టుల్లో 11మంది ఉద్యోగ విరమణ పొందారు. 59 మందికి పైగా ఎస్‌ఈలు, అనేక సర్కిళ్లలో ఈఈ పోస్టులు ఖాళీ అయ్యాయి. మరోవైపు శాఖలో కొత్తగా రెండు నెలల క్రితమే 687 మంది ఏఈలు నియామకమయ్యారు. కింది నుంచి పైస్థాయి వరకు ప్రమోషన్లు కల్పించేందుకు పెద్దగా ఇబ్బందులు కూడా లేవు. ఆ దిశగా చర్యలు చేపట్టాలని 3 నెలల క్రితం ప్రభుత్వం ఆదేశించింది. ఆ మేరకు ఉన్నతాధికారులు సీనియార్టీ జాబితాను సిద్ధం చేసి నివేదించారు. కానీ రెండు నెలలుగా ప్రభుత్వం మాత్రం ఎటూ తేల్చడం లేదు. గతంలోనే కమిటీలు వేసి నివేదించినా తాజాగా మళ్లీ మరోసారి కమిటీ వేసింది. దీనిపై ఇంజినీర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇది కాలయాపనకే తప్ప మరేమీ కాదని ఇంజినీర్లు నిప్పులు చెరుగుతున్నారు.

సీనియర్లను కాదని జూనియర్లకు..

- ప్రమోషన్లు, ఖాళీల భర్తీ చేపట్టకుండా తాత్సారం చేస్తున్న ప్రభుత్వం, మరోవైపు ఇష్టారీతిన అధికారులకు బాధ్యతలు అప్పగిస్తున్నది. వాస్తవానికి ఈఎన్సీ, సీఈ, ఎస్‌ఈ, ఈఈ ఇలా ఏ పోస్టు ఖాళీ అయినా వెంటనే సీనియార్టీ జాబితాలో అక్కడే ఉన్న ఇంజినీర్‌కు, ఒకవేళ అక్కడ సీనియర్ ఇంజినీర్ లేకుంటే ఆ బాధ్యతలను పక్కనే ఉన్న ఇతర సీఈ, ఎస్‌ఈ, ఈఈలకు అప్పగించడం ఆనవాయితీ. కానీ కాంగ్రెస్ సర్కారు నిబంధనలకు తిలోదకాలిచ్చింది. నచ్చినోళ్లకు, ఎమ్మెల్యేలు పైరవీ చేసినోళ్లకే బాధ్యతలు అప్పగిస్తున్నది. తమ అనుయాయుల కోసం కొన్నిచోట్ల సీనియర్ ఇంజినీర్లను సైతం బలవంతంగా బదిలీ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఏడాదిలో 2004 బ్యాచ్‌కు చెందిన సీనియర్లను పక్కన పెట్టి 2005, 2007 బ్యాచ్‌లకు చెందిన పదుల సంఖ్యలో ఇంజినీర్లను ఉన్నతస్థానాల్లో ఎఫ్‌ఏసీలుగా నియమించారని బాధిత ఇంజినీర్లు నిప్పులు చెరుగుతున్నారు. ఈ వ్యవహారంలో సచివాలయంలోని ఓ అధికారి చక్రం తిప్పుతున్నారని బాహాటంగానే చర్చించుకుంటున్నారు.
- సాగునీటిశాఖ పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సొంత నియోజకవర్గం హుజూర్‌నగర్‌లో ఈఈ పోస్టు బాధ్యతలను 2004 బ్యాచ్ ఇంజినీర్‌ను పక్కన పెట్టి, 2005 బ్యాచ్‌కు చెందిన జూనియర్‌కు అప్పగించారు.
- నిర్మల్ జిల్లాలో కూడా ఓ ఎమ్మెల్యే బంధువైన 2007 బ్యాచ్‌కు చెందిన ఇంజినీర్‌ను నియమించారు.
- బోధన్ డివిజన్‌లోనూ ఓ ఎమ్మెల్యే పైరవీతో 2005 బ్యాచ్‌కు చెందిన జూనియర్ ఇంజినీర్‌కే బాధ్యతలు అప్పగించారు.
- ఆదిలాబాద్, నల్లగొండతోపాటు, ఇతర జిల్లాల్లోనూ ఇదే దుస్థితి నెలకొన్నది.
- కీలకస్థానాల్లో ఉన్నవారు సెలవుపెట్టినా, విరమణ పొందిన వెంటనే తాత్కాలికంగా బాధ్యతలు అప్పగిస్తారు. కానీ ఖమ్మం, ములుగు సీఈ పోస్టులు ఖాళీ ఏర్పడి దాదాపు 5 రోజులు దాటినా ఇప్పటివరకు ఇన్‌చార్జిలను నియమించలేదు.

ఒక్కరికే రెండుకు మించి బాధ్యతలు

- ఒక్క టెరిటోరియల్, సర్కిల్, డివిజన్‌కు చెందిన బాధ్యతలతోనే ఇంజినీర్లు సతమతమవుతుంటారు. ఆయా ఇంజినీర్లు తమ పరిధిలోని ప్రాజెక్టుల పర్యవేక్షణ, పనుల నిర్వహణ, ఇతరత్రా బాధ్యతలు నిర్వర్తించేందుకే సమయం సరిపోని పరిస్థితి. అదనంగా మరో టెరిటోరియల్, సర్కిల్, డివిజన్ బాధ్యతలు నిర్వర్తించాలంటే చాలా కష్టం. అలాంటిది ప్రస్తుతం ఇరిగేషన్‌శాఖలో పలువురు ఇంజినీర్లకు లెక్కకు మించి అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నారు.
- ఇరిగేషన్‌శాఖలో ఈఎన్సీ జనరల్ పోస్టు అత్యంత కీలకం. ప్రభుత్వంతో సంప్రదింపులు, అనేక కమిటీలకు చైర్మన్‌గా ఈఎన్సీ జనరలే కీలకం. నిరుడు ఫిబ్రవరిలో ఈ పోస్టు ఖాళీ కాగా ఇప్పటివరకు రెగ్యులర్ ఈఎన్సీని నియమించలేదు. ఈఎన్సీ (అడ్మినిస్ట్రేషన్) అనిల్‌కుమార్‌కే అదనపు బాధ్యతలను అప్పగించి ప్రభుత్వం చేతులు దులుపుకొన్నది.
- రామగుండం ఈఎన్సీ పోస్టు సైతం ఖాళీ కాగా ఆ బాధ్యతలను అప్పటికే జగిత్యాల సీఈగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎస్‌ఈ సుధాకర్‌రెడ్డికి అప్పగించారు. మొత్తంగా ఆయన రెండు అదనపు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.
- నాగర్‌కర్నూల్ టెరిటోరియల్‌లో ఓ డివిజన్ ఈఈకి సైతం మరో డివిజన్ ఈఈగా, ఇటీవలే సర్కిల్ ఎస్‌ఈగా అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది.
- నాగర్‌కర్నూల్ సర్కిల్-1 ఎస్‌ఈ (సూపరింటెండెంట్ ఇంజినీర్)గా విధులు నిర్వర్తిస్తున్న ఎస్‌ఈ విజయభాస్కర్‌రెడ్డికే నాగర్‌కర్నూల్ సీఈగా తొలుత అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఆ పోస్టుతో అనుబంధంగా తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ ఎండీగానూ నియమించింది. వనపర్తి సీఈ విరమణ పొందగా ఆ బాధ్యతలను కూడా విజయభాస్కర్‌రెడ్డికే కట్టబెట్టింది. కాళేశ్వరం కమిషన్‌లో టెక్నికల్ సీఈగానూ విజయభాస్కర్‌రెడ్డినే నియమించింది. ఇటీవల ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ (ఓఅండ్‌ఎం) ఈఎన్సీగానే సదరు విజయభాస్కర్‌రెడ్డికే అదనపు బాధ్యతలు అప్పగించింది. ఒక్కరికే 5 చోట్ల అదనపు బాధ్యతలు అప్పగించింది.

అంతర్రాష్ట్ర జలవిభాగం.. అగమ్యగోచరం

- సాగునీటిశాఖ పరిధిలో అంతర్రాష్ట్ర జలవిభాగం అత్యంత కీలకమైంది. నీటి కేటాయింపులు, అనుమతుల సాధన, న్యాయ సంబంధిత సమస్యలు, వాటి పరిష్కారం, పొరుగు రాష్ట్రాలతో సంప్రదింపుల అంశాల్లో కీలకభూమిక పోషిస్తుంది. అత్యంత కీలకమైన ఈ విభాగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తున్నది. అంతర్రాష్ట్ర జలవివాదాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నది.
- సాగునీటిశాఖకు, అంతర్రాష్ట్ర విభాగానికి సంబంధించి టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ (టీఏసీ) అనేది అత్యంత కీలకం. రాష్ట్ర జలహక్కులను పరిరక్షించడం, అందుకు భంగం కలిగేలా పొరుగు రాష్ట్రాలు చేపట్టే ప్రాజెక్టులను నిలువరించేందుకు సలహాలు, సూచనలు ఇవ్వడంలో ఈ కమిటీ అత్యంత క్రియాశీలకంగా పనిచేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఈ కమిటీని నియమించలేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు.
- ఇంటర్‌స్టేట్ వ్యవహారాల్లో హైడ్రాలజీ నిపుణులు అత్యవసరం. కానీ ప్రభుత్వం ఇప్పటికీ నియమించలేదు.
- డీపీఆర్‌ల తయారీ, అనుమతుల సాధనకు, సీడబ్ల్యూసీ లేవనెత్తే అభ్యంతరాలకు సహేతుకమైన వివరణలు ఇచ్చేందుకు ఆ రంగంలో నిపుణుడు అత్యవసరం. బీఆర్‌ఎస్ హయాంలో అందుకోసం ప్రత్యేకంగా కన్సల్టెంట్‌ను నియమించింది. కానీ కాంగ్రెస్ వచ్చాక ఉన్న కన్సల్టెంట్‌ను తొలగించింది. కొత్తవారిని నియమించలేదు.
- ట్రిబ్యునల్ విచారణలు, సుప్రీం కోర్టు, ఎన్జీటీ తదితర కేసుల నేపథ్యంలో ఇంటర్‌స్టేట్ అధికారులు ఢిల్లీకి నిత్యం వెళ్లడం, రావడం పరిపాటిగా మారింది. రవాణా ఖర్చులు, అందుకు సంబంధించిన అనుమతులు ఈఎన్సీ నుంచి తీసుకోవడం ఆనవాయితీ. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బ్లాంకెట్ పర్మిషన్‌ను సెక్రటరీ నుంచి తీసుకోవాలని నిర్దేశించింది. ఇది అధికారులకు కష్టతరంగా మారింది. అదీగాక ట్రావెల్, డీఏకి సంబంధించిన బిల్లులు సకాలంలో రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆగస్టుకు సంబంధించిన బిల్లులు కూడా ఇప్పటికీ ఇవ్వలేదంటే పరిస్థితి ఎలా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు.
- రాష్ట్ర ప్రాజెక్టుల అనుమతుల సాధనలో భాగంగా కేంద్ర సంస్థలతో నిత్యం సంప్రదింపులు జరిపేందుకు గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఢిల్లీలో ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. కొందరు ఇంజినీర్లను కూడా నియమించింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాలయాన్నే ఎత్తివేసింది. ట్రిబ్యునల్ విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో ఢిల్లీలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, ఒక ఎస్‌ఈ, ఈఈతో పాటు సపోర్టింగ్ స్టాఫ్‌ను అక్కడ నియమించాలని ప్రతిపాదనలు పంపినా ఇప్పటికీ పట్టించుకోని దుస్థితి నెలకొన్నది.

ఒక్కరికే ఐదు అదనపు బాధ్యతలు



నాగర్‌కర్నూల్ సర్కిల్-1 ఎస్‌ఈ (సూపరింటెండెంట్ ఇంజినీర్)గా విధులు నిర్వర్తిస్తున్న ఎస్‌ఈ విజయభాస్కర్‌రెడ్డికే నాగర్‌కర్నూల్ సీఈగా తొలుత అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఆ పోస్టుతో అనుబంధంగా తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ ఎండీగానూ ఆయననే నియమించింది. వనపర్తి సీఈ విరమణ పొందగా ఆ బాధ్యతను కూడా విజయభాస్కర్‌రెడ్డికే కట్టబెట్టింది. కాళేశ్వరం కమిషన్‌లో టెక్నికల్ సీఈగానూ విజయభాస్కర్‌రెడ్డినే నియమించింది. ఇటీవల ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ (ఓఅండ్‌ఎం) ఈఎన్సీగానూ సదరు విజయభాస్కర్‌రెడ్డికే అదనపు బాధ్యతలు అప్పగించింది. ఇలా ప్రభుత్వం ఒక్కరికే 5 చోట్ల అదనపు బాధ్యతలు అప్పగించడం వెనుక మర్మమేమిటో మరి!

నీటిపారుదల శాఖలో ఖాళీల వివరాలు

పోస్టు	మంజూరు	ఉన్నవారు	ఖాళీలు
ఈఎన్సీ, సీఈ, ఏఈ స్థాయి	2796	2436	360
టెక్నికల్, నాన్ టెక్నికల్, సూపరింటెండెంట్, రికార్డ్ అసిస్టెంట్	2538	1953	585
మొత్తం	5334	4389	945

ఏడాదిలో ఏర్పడ్డ ఖాళీలు 231
2 ఈఎన్సీ (జనరల్, ఓఅండ్‌ఎం) పోస్టులు ఖాళీ
22 సీఈల్లో 11మంది ఉద్యోగ విరమణ
59 మందికి పైగా ఎస్‌ఈలు, అనేక సర్కిళ్లలో ఈఈ పోస్టులు ఖాళీ

గాడితప్పిన పాలన..

ప్రమోషన్లు కల్పించకుండా ఖాళీ అయిన చోట్ల ఎక్కడికక్కడ ఇన్‌చార్జిలుగా నచ్చిన ఇంజినీర్లను ఇష్టారీతిన ప్రభుత్వం నియమిస్తుండడంతో సాగు నీటిపారుదల శాఖ పాలన మొత్తం గాడితప్పుతున్నదని సీనియర్ ఇంజినీర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదనపు బాధ్యతల వల్ల కీలకస్థానాల్లో ఉన్న ఇంజినీర్లు సమావేశాలకు, ప్రధాన కార్యాలయాలకే పరిమితమవ్వాల్సిన దుస్థితి నెలకొన్నదని, దీంతో క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించేవారే లేకుండా పోయారని చెప్తున్నారు. ఏ ఒక్కదానిపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేని పరిస్థితి నెలకొన్నది. ప్రస్తుతం కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేస్తుండగా, ఎక్కడ ఏ మేరకు, ఎప్పుడు, ఎవరు విడుదల చేస్తున్నారో తెలియని దుస్థితి ఉన్నది. ఇక ఇంజినీర్ల మధ్య ఆహ్లాదకర వాతావరణం లేకుండా పోవడంతో పాటు గ్రూపులుగా విడిపోయిన దుస్థితి నెలకొన్నది. సర్కారు అనాలోచిత, అడ్డదిడ్డమైన చర్యలతో సీనియర్ వర్సెస్ జూనియర్ అన్నచందంగా తయారైంది. ఉన్నతస్థానాల్లో బాధ్యతలు నిర్వర్తిస్తున్న వారికి దిగువనున్న సీనియర్ ఇంజినీర్లు సహకరించని పరిస్థితి నెలకొనగా, పరోక్షంగా సహాయ నిరాకరణ పాటిస్తున్నారని పలువురు బాహాటంగానే వాపోతున్నారు. మరోవైపు అదనపు బాధ్యతలతో తీవ్ర పనిభారంతో సతమతమవుతున్నారని అధికారులు వాపోతున్నారు. వర్షాలు తగ్గిన క్రమంలో, పనులు చేసేందుకు ఇదే అనువైన సమయమని, అయితే అదనపు బాధ్యతలతో ఏ పనిపైనా దృష్టిసారించలేపోతున్నామని వివరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి, కమిటీల పేరిట కాలయాపన చేయకుండా సత్వరమే ప్రమోషన్లు కల్పించి, పూర్తిస్థాయి అధికారులను నియమించి నీటిపారుదలశాఖను గాడిన పడేయాలని డిమాండ్ చేస్తున్నారు.

కోటాలో మరో నీట్ విద్యార్థి బలవన్మరణం

కోటా, జనవరి 17: రాజస్థాన్‌లోని కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఒడిశాకు చెందిన 18 ఏళ్ల విద్యార్థి తన హాస్టల్ గదిలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విజ్ఞాన్ నగర్‌లోని అంబేద్కర్ కాలనీలో ఈ ఘటన జరిగింది. ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లాకు చెందిన అభిజిత్ గిరి 2024 ఏప్రిల్ నుంచి ఇక్కడి ఓ ఇన్‌స్టిట్యూట్‌లో కోచింగ్ తీసుకుంటున్నట్టు పోలీసులు తెలిపారు. గురువారం రాత్రి భోజనాన్ని అందచేయడానికి హాస్టల్ గదికి వచ్చిన మెస్ కార్మికుడికి తలుపు ఎంతకూ తెరవకపోవడంతో తలుపులు పగలగొట్టి చూడగా లోపల ఫ్యానుకు ఉరేసుకుని అభిజిత్ కనిపించాడని పోలీసులు చెప్పారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ప్రొఫార్మా 10-01
బహిరంగ ప్రకటన
PUB/0052

దక్షిణ మధ్య రైల్వేలోని దిగువ సూచించిన సెక్షన్ యొక్క పూర్తి చెయ్యబడిన సెక్షన్ పైగల రైల్వే లైన్లు మరియు ఆవరణలు ఉపయోగించు వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది: 25000 ఓల్టులు, 50HZ, A.C. ఓవర్‌హెడ్ ట్రాక్షన్ వైర్ల నందు సెక్షన్‌కు ఎదురుగా తెలిపిన తేదీన లేదా ఆ తర్వాత విద్యుత్తు సరఫరా జరుగును. సదరు తేదీన మరియు సదరు తేది నుండి అన్ని వేళలా ఓవర్‌హెడ్ ట్రాక్షన్ లైన్‌లో విద్యుత్తు సరఫరా జరుగుతున్నట్లుగా పరిగణించబడును మరియు అనధీకృత వ్యక్తి ఎవరూ సదరు ఓవర్ హెడ్ లైన్ సమీపంలో ప్రవేశించరాదు లేదా పనిచేయరాదు.

సెక్షన్	తేది
సికింద్రాబాద్ డివిజన్, కాజీపేట-విజయవాడ సెక్షన్‌లో OHE మాస్ట్ లొకేషన్ 459/11 & 12 (Km/Ch:459/378.28) నుండి 460/11 (Km/Ch: 460/ 330.00) & 460/12 (Km/Ch:460/339.00) వరకు డోర్నకల్ జంక్షన్ మరియు గార్ల స్టేషన్ల మధ్య ఇంతకుముందు మళ్ళించిన లైన్ల శాశ్వత రిస్టోరేషన్ విద్యుదీకరణ.	17-01-2025

ప్రొఫార్మా 10-2
AC 25KV ట్రాక్షన్ ప్రారంభం
"రహదారి వినియోగదారులకు హెచ్చరిక"

దక్షిణ మధ్య రైల్వేలోని కాజీపేట-విజయవాడ సెక్షన్‌లో OHE మాస్ట్ లొకేషన్ 459/11 & 12 (Km/Ch:459/378.28) నుండి 460/11 (Km/Ch: 460/ 330.00) & 460/12 (Km/Ch:460/339.00) వరకు డోర్నకల్ జంక్షన్ మరియు గార్ల స్టేషన్ల మధ్య ఇంతకుముందు మళ్ళించిన లైన్ల శాశ్వత రిస్టోరేషన్‌పై 25KV ac ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ప్రారంభానికి సంబంధించి ప్రజలకు సమాచార నిమిత్తం ఈ విధంగా ప్రకటించడమైనది, లైవ్ ట్రాక్షన్ వైర్ యొక్క ప్రమాదకర సమీపానికి వెళ్లకుండా అత్యధిక ఎత్తుగల లోడ్స్‌తో వెళ్ళు వాహనములను నివారించు నిమిత్తం రోడ్డు లెవల్‌కు ఎగువన 4.78 మీటర్ల స్పష్టమైన గరిష్ట ఎత్తుతో అన్ని లెవల్ క్రాసింగ్స్ వద్ద హైట్‌గేజ్‌లు స్థాపించబడినవి.
లోడ్‌తో వెళ్లు వాహనముల యొక్క కార్యార్థం కొరకు పైన నిర్దిష్టపరచిన ఎత్తుని గమనించవలసిందిగా మరియు రహదారి వాహనములనందు తీసుకెళ్లు లోడ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ హైట్ గేజ్‌లను అతిక్రమించరాదని ప్రజలకు ఇందుమూలంగా ప్రకటించడమైనది.
అత్యధిక ఎత్తుతో కూడిన లోడ్ వల్ల సంభవించే ప్రమాదాలు దిగువ విధంగా ఉంటాయి:
i) హైట్‌గేజ్‌కు ప్రమాదం మరియు తదుపరి రహదారికి మరియు అలాగే రైల్వే లైన్‌కు అవరోధం కలుగుతుంది.
ii) వాహనములపై తీసుకెళ్ళు సామాగ్రికి లేదా పరికరాలకు లేదా వాహనములకు సైతం ప్రమాదం సంభవించవచ్చు.
iii) కండక్టర్లను తాకుట లేదా వాటి యొక్క ప్రమాదకర సమీపానికి వెళ్ళు కారణంగా అగ్ని ప్రమాదం సంభవించవచ్చు మరియు ప్రాణాంతకం కావచ్చు.
తేది: 17.01.2025 సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/TRD/సికింద్రాబాద్
A0066

కొంపముంచిన డెకత్‌యాప్

అచ్చంపేటలో కోటికిపైగా పెట్టుబడులు

అచ్చంపేట, జనవరి 17 : అత్యాశకుపోయి ఆన్‌లైన్ యాప్‌లో ఉన్నదంతా పోగొట్టుకున్నారు నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన కొందరు. అచ్చంపేట, పదర, అమ్రాబాద్, బల్మూర్, ఉప్పునుంతల, కల్వకుర్తికి చెందిన కొందరు డెకత్‌యాప్‌లో పెట్టుబడి పెడితే తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని భావించారు. రూ.50 వేలు పెట్టుబడి పెడితే రోజుకు రూ.3 వేలు చొప్పున 30 రోజులపాటు, రూ.లక్ష పెట్టుబడి పెడితే రోజుకు రూ.5 వేల చొప్పున 30 రోజులు.. ఇలా ఎంతపెట్టుబడి పెడితే అంత రోజువారీగా ఇచ్చేవిధంగా రూ.1.50 లక్షల వరకు పెట్టారు. దీంతో రూ.650 నుంచి రూ.1.50 లక్షల వరకు నాలుగు నెలలుగా అచ్చంపేట ప్రాంతంలోనే దాదాపు రూ.కోటికిపైగా పెట్టుబడులు పెట్టినట్టు సమాచారం. ఓ రైతు పత్తి అమ్మగా వచ్చిన రూ.1.50 లక్షలు అందులోనే పెట్టుబడి పెట్టాడు. రోజూ డబ్బులు వస్తుండటంతో పెద్ద మొత్తంలో డబ్బులు డిపాజిట్ చేశాక యాప్‌ను తొలగించారు. దీంతో తాము మోసపోయామని గ్రహించి లబోదిబోమంటున్నారు.

లైంగికదాడి కేసులో నిందితుడి రిమాండ్

ఇబ్రహీంపట్నంరూరల్, జనవరి 17 : ఇంజినీరింగ్ విద్యార్థినిపై లైంగికదాడికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఏసీపీ కేపీవీ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం పరిధిలోని మంగల్‌పల్లి సమీపంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న ఓ విద్యార్థిని స్థానిక ప్రైవేటు హాస్టల్‌లో ఉంటున్నది. ఈ వసతిగృహ భవనంలోని కింది భాగంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారి వద్ద నల్గొండజిల్లా అక్కనబోయిన ప్రాంతానికి చెందిన అజిత్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి మద్యం సేవించిన అజిత్ హాస్టల్ రూంలో ఉన్న విద్యార్థినిపై లైంగికదాడి చేశాడు. డయల్ 100 డయల్ ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని శుక్రవారం మంగల్‌పల్లిలో పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్టు ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు తెలిపారు.

ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏండ్ల జైలు

ఇస్లామాబాద్: భూ కుంభకోణం కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏండ్ల జైలు శిక్ష, ఆయన సతీమణికి ఏడేండ్ల కారాగార శిక్ష పడింది. అల్-కదిర్ ట్రస్ట్ కేసులో వీరిద్దరూ దోషులని అవినీతి నిరోధక కోర్టు శుక్రవారం తీర్పు చెప్పింది. వీరిద్దరూ ప్రభుత్వానికి 5 వేల కోట్ల పాకిస్థానీ రూపాయలు నష్టం కలిగించారని నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో 2023 డిసెంబరులో కేసు నమోదు చేసింది.

RELOADED VERSION FROM TODAY IN THEATRES

మల్టిప్లెక్స్ టికెట్ ధర : ~~295~~/- 150/-, ~~350~~/- 200/-
సింగిల్ స్క్రీన్స్ టికెట్ ధర : 112/-, 90/-, 55/-,

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.00,2.00,6.00,10.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
MYTHRI THEATRES విమల్ 70 - బాలానగర్ 8.00AM 64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond
MYTHRI THEATRES రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.45

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
AMR ఎఎంఆర్ - మౌలాలి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
AAA ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి
TIVOLI టివోలి - సికింద్రాబాద్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

పివిఆర్‌యస్2 - వరంగల్
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
కెపియస్ (ఆదిత్య) - ఖమ్మం 11.00AM
సియస్ గెలాక్సీ ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్ 11.00AM
పివిఆర్ వేణు - నిజామాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - బైంసా
శాంతి 70 ఎ/సి - మరిపెడ
రంగ ఎ/సి - కోదాడ
దర్శన్ 70 ఎ/సి - కామారెడ్డి

హిందీ వెర్షన్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
Cinépolis సుధ - శాలిబండ
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX సత్యనెక్లిస్ మాల్స్ ఎ/సి - కవాడిగూడ
MYTHRI MOVIE DISTRIBUTORS LLP